ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 4 | సంచిక: 169 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 27 సెప్టెంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి





## వ్యక్తిగత హాజరు
# అవసరం లేదు!

సర్ నోటీసులపై ఈసీ కీలక ప్రకటన

అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత హాజరు అవసరం లేదు

కొత్త ఓటర్లు నిరంతర నమోదు ప్రక్రియ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు

20 రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటరు జాబితా సవరణ పూర్తి

ఫారం-6 డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించిందని వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 (ప్రభాత ఉదయం)**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక ఊరటనిచ్చింది. ఓటర్లు వ్యక్తిగత విచారణకు హాజరు కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. బీఎల్వోలే ఓటర్ల ఇంటికి వచ్చి అవసరమైన డాక్యుమెంట్లను తీసుకుంటారని వివరించింది. ఈ మేరకు శనివారం ఢిల్లీలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి సమావేశమై పలు అంశాలపై స్పష్టతనిచ్చారు. సవరణ ప్రక్రియలో భాగంగా ఫారం-6కు జతపరిచే డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సైతం సమర్థించిందని ఈ సందర్భంగా ఈసీ గుర్తుచేసింది. బీహార్, పశ్చిమ బెంగాల్‌తో సహా ఇప్పటికే 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తయిందని ఎన్నికల సంఘం వెల్లడించింది. జాబితాలో పేర్లు లేని వారు, యువత, తొలిసారి ఓటు హక్కు పొందిన వారు నిరంతర నమోదు ప్రక్రియ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని సూచించింది. ఇందుకోసం సంబంధిత నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిని (జు=నా) సంప్రదించాలని, త్వరలో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని పేర్కొంది. ఇటీవల గోవాలో 97 మంది అర్హులైన ఓటర్ల పేర్లు తుది జాబితాలో గల్లంతైన ఉదంతంపై ఈసీ స్పందిస్తూ,

..మిగతా 2లో

## హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో
# మన్మోహన్‌సింగ్ విగ్రహం ఏర్పాటు

విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

భారతరత్న ఇవ్వకపోవటం శోచనీయమని ఆవేదన



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని విప్రో సర్కిల్‌లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వకపోవటం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలనలో మన్మోహన్‌సింగ్ తీసుకున్న నిర్ణయాలు చాలా గొప్పవన్న సీఎం రేవంత్‌రెడ్డి భారతదేశం గర్వించదగిన జాతిరత్నం డాక్టర్ మన్మోహన్‌సింగ్ అని కొనియాడారు. మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వకపోవటం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. మన్మోహన్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని విప్రో సర్కిల్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. మన్మోహన్‌సింగ్ స్మారక పార్క్ ఏర్పాటు చేశారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా

..మిగతా 2లో

# గణేశ్ నిమజ్జనం సక్సెస్..

పోలీసులతో కలిసి డ్యాన్స్ చేసిన సీపీ సజ్జనార్

హైదరాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన గణేశ్ నిమజ్జనం

విజయవంతమైన బందోబస్తుతో పోలీసుల సంబరాలు

సిబ్బందితో కలిసి డ్యాన్స్ చేసిన హైదరాబాద్ సీపీ సజ్జనార్

ట్యాంక్‌బండ్, అసెంబ్లీ వైపు ట్రాఫిక్ ఆంక్షల ఎత్తివేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ నగరంలో గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును విజయవంతంగా నిర్వహించడంతో పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తన సిబ్బందితో కలిసి సంబరాలు జరుపుకున్నారు. నిమజ్జన ప్రక్రియ ముగిసిన అనంతరం, తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ కింద పోలీసు సిబ్బందితో కలిసి సీపీ సజ్జనార్ నృత్యం చేశారు. 'ది ప్యారడైజ్' చిత్రంలోని 'ఆయా షేర్' పాటకు ఆయన చిందులేశారు. గత కొన్ని రోజులుగా విధుల్లో నిమగ్నమై అప్రమత్తంగా ఉన్న పోలీసులు, నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి కావడంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉన్నతాధికారి స్వయంగా వారితో కలవడంతో సిబ్బందిలో ఉత్సాహం రెట్టింపైంది. మరోవైపు, నగరంలో నిమజ్జన క్రతువు ముగియడంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలను ఎత్తివేశారు. సచివాలయం పరిసర ప్రాంతాలైన ట్యాంక్‌బండ్, లిబర్టీ, అసెంబ్లీ మార్గాల్లో వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సాధారణ స్థితికి చేరుకుంది.





## పాకిస్థాన్‌లో
# ఆత్మాహుతి దాడి

11 మంది మృతి

పాకిస్థాన్‌లో పోలీసు చెక్‌పోస్ట్‌పై ఆత్మాహుతి దాడి

ఈ ఘటనలో 11 మంది మృతి, 30 మందికి గాయాలు

పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వెల్లడి

దాడికి బాధ్యత ప్రకటించుకున్న తెహ్రీక్-ఇ-తాలిబన్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 (ప్రభాత ఉదయం)**

పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి మారణహోమం సృష్టించారు. వాయవ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో శనివారం చోటుచేసుకున్న ఆత్మాహుతి దాడిలో కనీసం 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. డేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలోని ఒక రహదారి పక్కన ఉన్న పోలీసు చెక్‌పోస్ట్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది. పేలుడు పదార్థాలతో నింపిన వాహనంతో వచ్చిన ఆత్మాహుతి బాంబర్, చెక్‌పోస్ట్ సమీపంలోకి రాగానే తనను తాను పేల్చుకున్నాడు. ఈ పేలుడు ధాటికి ఆ ప్రాంతం ఒక్కసారిగా దద్దరిల్లింది. ఈ ఘటనలో భారీ స్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఈ ఘాతుకానికి తమదే బాధ్యతని పాకిస్థానీ తాలిబన్‌గా పిలిచే తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ప్రకటించింది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు గణనీయంగా పెరిగాయి. ప్రధానంగా టీటీపీ, బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి వేర్పాటువాద సంస్థలు వరుస దాడులకు పాల్పడుతున్నాయి. ఈ తాజా ఘటనతో దేశంలోని భద్రతా వ్యవస్థలోని లోపాలపై మరోసారి తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు
# రంగం సిద్ధం



నవంబర్ రెండో వారం నుంచి పనులు ప్రారంభం

2027 వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని లక్ష్యం

అక్టోబర్ 5న సీడబ్ల్యూసీకి డిజైన్లు సమర్పించనున్న అధికారులు

భద్రత, నాణ్యతలో రాజీ లేదన్న మంత్రి ఉత్తమ్

2లో..

## నైరుతి రుతుపవనాల
# సీజన్ ముగిసింది

లోటు వానలతో సమాప్తం

చివరలో కొంతమేర ఆదుకున్న వాయుగుండం

నేటి నుండి అక్టోబర్ రెండు వరకు మళ్ళీ వేడి గాలులు

2లో..



# నిర్ణీత గడువులోగా ఎస్టీపీల పనులు పూర్తి చేయాలి: ఎండీ అశోక్ రెడ్డి

### ప్రతి పనికి దశలవారీ లక్ష్యాలు.. పూర్తి చేయాల్సిన తేదీలు నిర్దేశించాలి

### ప్రతి 15 రోజులకోసారి పురోగతి నివేదికతో సమీక్ష

### పనుల వేగం, నాణ్యత, ఎలక్ట్రో-మెకానికల్ పనులపై ప్రత్యేక దృష్టి






**హైదరాబాద్, సెప్టెంబర్ 26(ప్రభాత ఉదయం)**

జలమండలి పరిధిలో నిర్మాణంలో ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు పటిష్ఠ కార్యాచరణతో ముందుకు సాగాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్టీపీల నిర్మాణం, అనుబంధ మౌలిక వసతుల పనుల పురోగతిపై శనివారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కో ఎస్టీపీ ప్రస్తుత స్థితి, పనుల పురోగతి, పెండింగ్ అంశాలు, నాణ్యత, ఎలక్ట్రో-మెకానికల్ పనులు తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు.ఇప్పటికే గణనీయమైన పురోగతి సాధించిన పనులను మరింత వేగవంతం చేయాలని, జాప్యంలో ఉన్న పనులకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఎండీ స్పష్టం చేశారు.ప్రతి ఎస్టీపీకి దశలవారీ లక్ష్యాలు, వాటిని చేరుకోవాల్సిన తేదీలు నిర్దేశించాలని ఆదేశించారు. ఇప్పటివరకు సాధించిన పురోగతి, నిర్ణీత కాలపట్టికతో పోలిస్తే ముందంజ లేదా వెనుకబాటు, జాప్యానికి కారణాలు, చేపట్టాల్సిన తదుపరి చర్యలు, సవరించిన లక్ష్య తేదీ తదితర వివరాలతో సమగ్ర పురోగతి నివేదిక రూపొందించాలని సూచించారు.ప్రతి 15 రోజులకోసారి ఈ నివేదిక ఆధారంగా పనుల పురోగతిని సమీక్షిస్తామని ఎండీ తెలిపారు. నిర్ణీత కాలపట్టిక కంటే వెనుకబడిన పనుల్లో లోటును భర్తీ చేసేందుకు అదనపు బృందాలు, కార్మికులు, యంత్రాలు, ఇతర వనరులను సమకూర్చాలని ఆదేశించారు. పురోగతి నివేదికల సమర్పణలో ఎలాంటి జాప్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు.మేనేజర్, డీజీఎం, జీఎం స్థాయి అధికారులు తమ పరిధిలోని పనులపై పూర్తి బాధ్యత తీసుకోవాలని ఎండీ ఆదేశించారు. కేవలం క్షేత్రస్థాయి తనిఖీలు, పురోగతి చిత్రాల నమోదుకే పరిమితం కాకుండా పనుల ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ప్రతి ఎస్టీపీకి రోజువారీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిర్మాణంలోని ప్రతి దశకు నిర్దిష్ట కాలపట్టిక అమలు చేయాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, యంత్ర సామగ్రిని సమర్థంగా వినియోగించి పనుల వేగాన్ని పెంచాలని ఆదేశించారు. కార్మికులు, నిర్మాణ సామగ్రి లేదా యంత్రాల కొరత కారణంగా పనులు నిలిచిపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, కాంట్రాక్టర్లతో నిరంతరం సమన్వయం చేసుకుని అవసరమైన వనరులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.నిర్మాణ పనులు నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరిగేలా ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత పటిష్ఠం చేయాలని ఎండీ ఆదేశించారు. నాణ్యతపై సందేహాలు లేదా అభ్యంతరాలు ఉన్న పనులకు సంబంధించిన కొలతలు, మెజర్‌మెంట్ బుక్స్, ఇతర సాంకేతిక రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. పనుల వేగంతో పాటు నాణ్యతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.సివిల్ నిర్మాణ పనులు పూర్తయ్యే నాటికి ఎలక్ట్రో-మెకానికల్ పనులు పెండింగ్‌లో ఉండకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ఎండీ ఆదేశించారు. నిర్మాణ పనులు గణనీయంగా పూర్తయిన ఎస్టీపీలకు అవసరమైన యంత్ర పరికరాలు, విద్యుత్ కేబుళ్లు తదితర సామగ్రి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.పరికరాల సేకరణ, సరఫరాకు అవసరమయ్యే కాలవ్యవధిని ముందుగానే అంచనా వేసి తదనుగుణంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మార్చి గడువును దృష్టిలో ఉంచుకుని సాధ్యమైన పనులను అంతకంటే ముందే పూర్తి చేసేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.ఎస్టీపీ నిర్మాణ పనులకు ఆటంకం కలిగిస్తున్న నీటి ప్రవాహం, సాగునీటి శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఎండీ ఆదేశించారు. అవసరమైతే ఉన్నతస్థాయిలో సాగునీటి శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని నీటి ప్రవాహాన్ని మళ్లించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమస్యలు నిర్మాణ పనులతో పాటు భవిష్యత్తులో ఎస్టీపీల నిర్వహణపైనా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున పెండింగ్‌లో ఉంచకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.పనుల పురోగతికి అనుగుణంగా కొలతల నమోదు, బిల్లుల తయారీ, సమర్పణ, చెల్లింపుల ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగాలని ఎండీ ఆదేశించారు. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు సిద్ధం చేసి సమర్పించాలని, ఏ దశలోనూ అనవసర జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో ఆపరేషన్ డైరెక్టర్ వాస సత్యనారాయణ, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ బి. మహేష్ కుమార్, సీజీఎంలు పద్మజ, సుజాత, ఎస్టీపీ విభాగం జీఎంలు, సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# గద్వాల పురపాలక పన్నుల నిధుల్లో అవకతవకలు

### విచారణ జరిపించాలని

### కలెక్టర్‌కు బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఫిర్యాదు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26(ప్రభాత ఉదయం)**

గద్వాల పురపాలక సంఘం పరిధిలో ప్రజల నుండి వసూలు చేసిన పన్నుల నిధులలో భారీగా అవకతవకలు జరిగాయని, దీనిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ శనివారం బీఆర్ఎస్ కౌన్సిలర్లు మరియు పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గద్వాల మున్సిపాలిటీలో మున్సిపల్ షాపుల నుంచి అద్దెను వసూళ్లు చేసి, మున్సిపాలిటిలో జమ చేయలేదని, అలాగే పన్నుల రూపంలో వసూలైన నిధుల వినియోగంపై సందేహాలు ఉన్నాయని, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కౌన్సిలర్లు సంటన్న, చిన్న రాముడు, జగదీశ్, మోహన్ యాదవ్, నర్సింహ, గువ్వల గోపాల్‌లతో పాటు నాయకులు చిత్తారి కిరణ్, కమ్మరి రాము తదితరులు ఉన్నారు.





# గద్వాల్ జిల్లాలో మార్మోగిన లడ్డూ ప్రసాదం వేలం పాట

### రెవెన్యూ కాలనీ రికార్డు స్థాయిలో లడ్డూ వేలం

### 15కేజీల లడ్డూ ప్రసాదం రూ.3,00,0016 జీఎన్అర్ కంస్ట్రక్షన్ గోపినాథ్ రెడ్డి, 10 కేజీల లడ్డు ప్రసాదం రూ.1,00,016 లకు గడ్డం పవిత్ర కైవసం

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26(ప్రభాత ఉదయం)**

గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని రెవెన్యూ కాలనీలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి నిర్వహించిన గణనాథుడి లడ్డూ వేలం పాట ఘనంగా జరిగింది. ఆర్ వి సి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలం పాటలో భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకునేందుకు ఉత్సాహంగా పోటీ పడ్డారు.15కేజీల, 10కేజీల లడ్డూ ప్రసాదం వేలం పాటలో పలువురు పోటీదారులు భారీగా సవాళ్లు చేయగా, చివరకు 15కేజీల లడ్డూ ప్రసాదాన్ని జివిన్ అర్ కంస్ట్రక్షన్ గోపినాథ్ రెడ్డి రూ.3,00,016 కైవసం చేసుకోగ 10కేజీల లడ్డూ ప్రసాదాన్ని గడ్డం పవిత్ర రూ.1,00,016 కైవసం చేసుకున్నారు. గణనాథుడి పవిత్ర ప్రసాదం తమ కుటుంబానికి దక్కడం అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు.రెవిన్యూ కాలనీలో వినాయక చవితి సందర్భంగా లడ్డూ వేలం పాటకు ఏటా ఆదరణ పెరుగుతూ వస్తోంది. భక్తులు గణనాథుడి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తుండటంతో ప్రతి ఏడాది వేలం పాటలో పోటీ మరింత పెరుగుతోంది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ఆర్ వీసి యూత్ సభ్యులు పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆప్ రాష్ట్ర అధ్యక్షురాలు హేమ సుదర్శన్ జిల్లోజు

# తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం

### జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 300 స్థానాల్లో పోటీ చేస్తుంది : అంటూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు హేమ సుదర్శన్ జిల్లోజు

**బుద్వేల్, సెప్టెంబరు 26(ప్రభాత ఉదయం) :**

విద్యా, వైద్యం, ఉపాధి కల్పనే ధ్యేయంగా ఆమ్ ఆద్మీ పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు హేమ సుదర్శన్ జిల్లోజు అన్నారు. శనివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలు చెల్లించే పన్నులకు ప్రతిఫలంగా మెరుగైన ప్రజా సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు .ఢిల్లీ, పంజాబ్‌లో విద్య, వైద్యం, విద్యుత్, ఉపాధి, రైతులు, మహిళల భద్రత తదితర అంశాలపై తమ ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమాలను పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణలోనూ అమలు చేస్తామన్నారు.

**కార్పొరేటర్ గా పోటీ చేయాలనుకుంటున్నారా :**

అప్ తరపున కార్పొరేటర్ గా పోటీ చేయాలనుకునే వారు 94922 78787 నెంబర్ లో సంప్రదించాలని హేమ సుదర్శన్ జిల్లోజు కోరారు. మహిళలకు 50 శాతం అవకాశాలు కల్పిస్తామని, యువతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

### హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో

# మన్మోహన్‌సింగ్ విగ్రహం ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి...



ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. మన్మోహన్‌సింగ్ జీవితం జెన్‌జీ సహా అన్ని తరాలకు ఒక స్ఫూర్తి అని సీఎం తెలిపారు. మారుమూల గ్రామం నుంచి ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ వరకు మన్మోహన్‌సింగ్ విద్యాభ్యాసం సాగిందని, తన చదువు, విజ్ఞానం అంతా దేశానికే ఉపయోగపడాలని భావించి భారత్‌కు తిరిగివచ్చారని గుర్తు చేశారు. మన్మోహన్‌సింగ్, పీవీ నర్సింహారావు ఆలోచనల ఫలితమే సరళీకృత ఆర్థిక విధానమని, ఆనాడు ఇద్దరూ కలిసి తీసుకున్న నిర్ణయాలే ఇవాళ దేశాన్ని పటిష్ఠంగా నిలబెట్టాయని, ఇలాంటి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లు ఏర్పడ్డాయని కొనియాడారు. దేశం విషయానికి వస్తే నెహ్రూ- సర్దార్ వల్లాభాయ్ పటేల్ జోడీ శాశ్వతంగా నిలిచిపోతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ విషయంలో మన్మోహన్‌సింగ్, సోనియాగాంధీ పేర్లు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని, ఆర్థికంగానే కాదని రాజకీయంగా కూడా దేశం కొన్నాళ్లు సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని, దేశం రాజకీయ సంక్షోభంలో ఉన్నప్పుడు మన్మోహన్‌సింగ్ దేశ పగ్గాలు చేపట్టారని వెల్లడించారు. మన్మోహన్‌సింగ్ సరళీకృత ఆర్థికవిధానాల వల్లే ఇలాంటి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లు ఏర్పడ్డాయన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దేశం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టారని కొనియాడారు. మన్మోహన్‌సింగ్ ఆర్థిక పరిజ్ఞానం తెలిసి పీవీ నర్సింహారావు బాధ్యతలు ఇచ్చారని, మన్మోహన్‌సింగ్‌ను ఎకనమిక్స్ టైమ్స్ ఎకనమిక్ ఫైటర్‌గా వర్ణించిందని గుర్తు చేశారు.

# నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసింది

### లోటు వానలతో సమాప్తం

### చివరలో కొంతమేర ఆదుకున్న వాయుగుండం

### నేటి నుండి అక్టోబర్ రెండు వరకు మళ్ళీ వేడి గాలులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో నైరుతి రుతుపవనాల సీజన్ ముగిసింది. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు నిరాశే మిగిల్చినా, బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం చివరి రోజుల్లో ఆదుకుంది. గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురిసిన విస్తారమైన వర్షాల కారణంగా వర్షపాతం లోటు గణనీయంగా తగ్గింది. సీజన్ మొత్తం మీ ద 20 శాతంగా ఉన్న లోటు, ఈ వర్షాలతో 15 శాతానికి పరిమితమైంది.ప్టెంబర్ 22వ తేదీ వరకు రాష్ట్రంలో 34 శాతం లోటు వర్షపాతం నమోదైంది. అయితే గత నాలుగు రోజుల్లో కురిసిన భారీ వర్షాలతో ఈ నెల లోటు కేవలం 4 శాతానికి పడిపోయింది. ఈ కొద్దిరోజుల్లోనే సగటున 52 మిల్లీమీ టర్ల వర్షపాతం నమోదుకావడం విశేషం. ఈ వర్షాలకు ముందు 18 జిల్లాల్లో లోటు వర్షపాతం ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 14కు తగ్గింది. అయితే, ఏ జిల్లాలోనూ అధిక వర్షపాతం నమోదు కాలేదు.మరోవైపు, భారీ వర్షాల ప్రభావంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. శుక్రవారం సాయంత్రానికి 20.2 అడుగులకు చేరిన ప్రవాహం, నేడు (శనివారం) నాటికి 30 అడుగులకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో భద్రాద్రి జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ అప్రమత్తం చేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో 15 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. భూపాలపల్లి జిల్లాలో వర్షపు నీరు గనుల్లోకి చేరడంతో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగింది.వాయుగుండం ప్రభావం ముగియడంతో శనివారం నుంచి రాష్ట్రంలో ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. రేపటి (ఆదివారం) నుంచి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా వేడి వాతావరణం ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



### మెడికల్ కాలేజీ నిర్మాణ స్థలంలో

# కార్మికుడి మృతి

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26(ప్రభాత ఉదయం)**



జోగులాంబ గద్వాల జిల్లామెడికల్ కాలేజీ నిర్మాణ పనుల వద్ద పనిచేస్తున్న రజాక్ (26) అనే కార్మికుడు అనుమానస్పదంగా మృతి చెందాడు. చిన్న చింతకుంట మండలం మద్దూర్ కు చెందిన రజాక్ గద్వాల మెడికల్ కాలేజ్ వద్ద నిర్మిస్తున్న భవనం వద్ద కూలిగా పనిచేస్తున్నాడు. గుడిసెలో నివసిస్తున్న రజాక్ శనివారం మృతి చెందాడు. అయితే కుటుంబ సభ్యులకు తెలియకుండానే మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు అక్కడి చేరుకుని పలు అనుమానాలు వ్యక్తం చేశారు. కంపెనీ యాజమాన్యం మరియు సైట్ ఇన్‌ఛార్జ్‌పై కేసు నమోదు చేసి, బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, లేకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

### కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు

# రంగం సిద్ధం

మొదటి పేజీ తరువాయి...

ఎలాంటి రాజీ పడబోదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) సహా నిపుణుల కమిటీలు లేవనెత్తిన అభ్యంత రాలను, సూచనలను పరిగణనలోకి తీసుకున్నామని, జాతీయ స్థాయి సాంకేతిక సంస్థల సిఫార్సుల మేరకే పనులు చేపడతామని వెల్లడించారు. ఈ మూడు బ్యారేజీల భద్రతను పటిష్ఠం చేసి, వాటి పూర్తి సామర్థ్యాన్ని పునరుద్ధరించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని ఆయన ఈ సమావేశంలో నొక్కిచెప్పారు.

# వ్యక్తిగత హాజరు అవసరం లేదు!

మొదటి పేజీ తరువాయి...



బూత్ స్థాయి అధికారులతో ఇంటింటి సర్వే చేయిస్తున్నామని తెలిపింది. గల్లంతైన వారిలో ఇప్పటికే 81 మంది ఫారం-6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకున్నారని గోవా సీఈవో వివరించారు.ఎన్నికల కమిషనర్లు క్యాబినెట్ సెక్రటరీకి రాసిన లేఖపై తలెత్తిన ఊహాగానాలపై కూడా ఈసీ స్పష్టత ఇచ్చింది. సదరు లేఖ ఎన్నికల సంఘానికి డిప్యుటేషన్‌పై వచ్చిన ఒక అధికారి పనితీరుకు సంబంధించినదని, అంతే తప్ప ఈసీ లేదా ఐటీ శాఖల విధానపరమైన అంశాలకు దానికి ఎలాంటి సంబంధం లేదని వివరించింది.

# వందలాది మంది దైవ సేవకులు, కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య రెవరెండ్ డాక్టర్ జీ ఎస్ విజయ భూషణం 80వ జన్మదిన వేడుకలు


కుటుంబ సభ్యులు, సంఘ పెద్దల సమక్షంలో 80 కిలోల కేక్ కట్ చేస్తున్న రెవరెండ్ డాక్టర్ జీ ఎస్ విజయ భూషణం


రెవరెండ్ డాక్టర్ జీ ఎస్ విజయ భూషణం ను సన్మానిస్తున్న కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు


రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు

**బుద్వేల్, సెప్టెంబరు 26 (ప్రభాత ఉదయం) :**

గాస్పెల్ ట్రంపెట్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, రంగారెడ్డి జిల్లా పాస్టర్స్ , మినిస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ జీ ఎస్ విజయ భూషణం 80వ జన్మదిన వేడుకలు శనివారం పీడీపీ చౌరస్తా సమీపం లో గల రాయల్ హయత్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, గాస్పెల్ ట్రంపెట్స్ మినిస్ట్రీస్ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు డోనాల్డ్ చర్చ్ సీనియర్ పాస్టర్ బిషప్ మోజెస్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బైబిల్ సందేశాలను బిషప్ జోహాబ్ లోహర అందచేశారు. బైబిల్ లో అనేక మంది భక్తులు దేవుని కృప పొందుకున్నారని గుర్తు చేశారు. మోషే దేవుని కృప పొందుకున్నారని, మరియమ్మ దేవుని కృప పొందుకున్నాదని, ఎస్తేరు దేవుని కృప పొందుకున్నదని, పౌలు దేవుని కృప పొందుకుని ఆయన సేవను బలంగా చేశారని గుర్తు చేశారు. అలాంటి దేవుని కృప ను రెవరెండ్ డాక్టర్ జీ ఎస్ విజయ భూషణం పొందుకుని అనేక సంవత్సరాలుగా దేవుని పరిచర్య చేస్తున్నారన్నారు. చిన్న పిల్లలకు విద్యాబోధన, అవసరత లో ఉన్నవారిని ఆదుకోవడం, సేవకులను ధైర్య పరుస్తూ ముందుకు నడిపించడం లాంటి అనేక మేలు కరమైన పనులను డాక్టర్ విజయ భూషణం చేస్తున్నారని అభినందించారు. ఈ పరిచర్య ఇలానే ముందుకు కొనసాగాలని ప్రార్థించాల్సిన అవసరం ఉందన్నారు. కృప వెంట కృప కలిగే విధంగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా వివిధ దేశాల నుంచి డాక్టర్ జీ ఎస్ విజయ భూషణం ద్వారా మేలు పొందిన, బలపరచబడిన వారు శుభాకాంక్షలు తెలియ చేశారు. రంగారెడ్డి జిల్లా పాస్టర్స్, మినిస్టర్స్, రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్, మొయినాబాద్ పాస్టర్స్ ఫెలోషిప్, హ్యాపీ హోమ్స్, గోల్డెన్ హైట్స్ కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు డాక్టర్ జీ ఎస్ విజయ భూషణం ను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ భూషణం సతీమణి సిస్టర్ ఎస్తేర్ మేరీ విజయ, కుమార్తె సిస్టర్ మారనాథ, అల్లుడు రెవరెండ్ డాక్టర్ పాట్రిక్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు సయ్యద్ హిదాయతుల్లా షఫీ, సుజాత్ పటేల్, సర్ఫరాజ్ సిద్ధిఖీ, ముజాహిద్ సికిందర్, క్రైస్తవ సంఘాల పెద్దలు రెవరెండ్ ప్రియా సాగర్, రెవరెండ్ పి స్వర్ణ కుమార్, రెవరెండ్ కె సుందర్ పాల్, రెవరెండ్ సీ హెచ్ సునీల్ సామ్యూల్, పాస్టర్ బట్టు శ్రీకాంత్, పాస్టర్ ఎస్ యేసుమని, పాస్టర్ బట్టు సుజాత, పాస్టర్ లీనా కుమారి తదితరులు పాల్గొన్నారు.


ఎం కె శాంసన్ కుటుంబ సభ్యులు


క్రైస్తవ పెద్దలు


పాస్టర్లు, విశ్వాసులు

# స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ... ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..


చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా హైదర్ గూడ పెద్ద తాళ్ళ కుంట లో ఆమె విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్


చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో పాల్గొన్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి


వ్యవసాయ విశ్వవిద్యాలయం లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో పాల్గొన్న రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్

**బుద్వేల్, సెప్టెంబరు 26 (ప్రభాత ఉదయం)**

భూమి కోసం భుక్తి కోసం,పెత్తందారుల నిరంకుశత్వం నుంచి విముక్తి కోసం సాహసోపేతంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆనాడు, ఈనాడు ఏనాటికైనా అన్ని తరాలకు చాకలి ఐలమ్మ మహిళలకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారని పేర్కొన్నారు. అత్తాపూర్ శ్రీరామ వాషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131 వ జయంతి ఉత్సవం శనివారం ఉదయం జరిగింది. పెద్ద తాళ్లకుంట వద్ద ఉన్న ఆమె విగ్రహానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మున్సిపల్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాషర్మెంట్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కొండమీది నర్సింగరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పెత్తందారుల బానిస సంకెళ్ల నుంచి పేదల విముక్తి కోసం సాహసోపేతంగా పోరాటం చేసి బడుగుల ఆశాజ్యోతి గా నిలిచిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆశర్మన్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులకు ఆయన సూచించారు. పెద్ద తాళ్లకుంట వద్ద వాషర్ మెన్ కో-ఆపరేటివ్ అభివృద్ధి విషయంలోసొసైటీ సభ్యుల కు ఎల్లప్పుడూ తన అండదండలు ఉంటాయని హామీ ఇచ్చారు. చాకలి ఐలమ్మ పోరాటం ఒక కులానికి ఒక వర్గానికి పరిమితం కాదని, అన్ని వర్గాలకు ఆమె రోల్ మోడల్ అని మున్సిపల్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ కి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని వాషర్మెంట్ కో-ఆపరేటివ్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ బాధ్యులు అశోక్, సుధాకర్, మహేష్ శంకర్,హరినాథ్ తోపాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, పుర ప్రముఖులు కొలను సుభాష్ రెడ్డి, సామరాజ పాల్ రెడ్డి మంద్రా కొమురయ్య, ఎన్.మల్లారెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, తదితరులు


రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల లో పాల్గొన్న జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి లు


బుద్వేల్ బన్సీలాల్ నగర్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న రజక సంఘం నాయకులు పెండ్యాల శ్రీధర్, తదితరులు


బుద్వేల్ రజక సంఘం లో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న రజక సంఘం నాయకులు


బాబుల్ రెడ్డి నగర్ లో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న బీ ఆర్ ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్, తదితరులు

# ఉద్యాన పంటలలో అధిక దిగుబడులకు ఉద్యాన విశ్వ విద్యాలయం, రెడ్డీస్ ఫౌండేషన్ సంయుక్త కార్యాచరణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో కూరగాయ పంటలు అలాగే మామిడి, పామ్ ఆయిల్ పంటలలో అధిక దిగుబడులు సాధించేందుకు, రైతులకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి, శిక్షణ వంటి అంశాలపై రెడ్డీస్ ఫౌండేషన్ , శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం సంయుక్తంగా పనిచేయునట్లు వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజి రెడ్డి తెలిపారు. రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు, వర్సిటీ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ విషయం వెల్లడించారు. ముఖ్యంగా కూరగాయల పంటల రకాల సిఫార్సు, నేలల యాజమాన్యం, పురుగులు, తెగుళ్ల నివారణ లో ఆధునిక పరిజ్ఞానాన్ని అందించటంతో పాటు, ఖర్చులు తగ్గించి, నికర లాభాలు పెంచే పద్ధతులు రైతులకు అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ముందుగా రాష్ట్రం లోని రెండు ప్రాంతాలలో పైలట్ ప్రాజెక్ట్స్ వర్కింగ్ మోడల్ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. పంటల వారీగా, బ్లాక్ లుగా తీసుకొని సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు నేరుగా, అప్ ద్వారా, అలాగే ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అందజేయనున్నట్లు రాజి రెడ్డి తెలిపారు. అదే విధంగా, టమోటో, బెండ, క్యాబేజీ, కుకుర్బిటసెయస్



పంటలలో రసం పీల్చే పురుగులు, కాయ, పువ్వు తొలిచే పురుగుల నివారణకు అగ్రి హాక్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ అభివృద్ధి చేసిన ఇమేజ్ ఆధారిత స్మార్ట్ పెస్ట్ ట్రాప్ టెక్నాలజీ పై పైలట్ ప్రాజెక్ట్ చేపడుతున్నట్లు వైస్ ఛాన్సర్ అన్నారు. త్వరలోనే ఆ కంపెనీ తో అవగాహన ఒప్పందం చేసుకొనిన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఏ భగవాన్, పరిశోధన సంచాలకులు డా. డి. లక్ష్మీనారాయణ, బోర్డు మెంబర్ డా. శిఖామణి, కన్సల్టెంట్ డా. వీరాంజనేయులు, టెక్నికల్ అడ్వైసర్ డా. సునందిని, ప్లానింగ్, మానిటరింగ్ సెల్ డైరెక్టర్ డా. అనిత కుమారి, రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు రాజశేఖర్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిదాయకం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26(ప్రభాత ఉదయం)**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమం బలోపేతమైందని, తద్వారా లక్షలాది ఎకరాల భూమి పేద ప్రజలకు పంపిణీ అయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వంటి మహనీయుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ జి. మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. 1895లో జన్మించి 1985లో మరణించిన వీరనారి చాకలి ఐలమ్మ తన జీవితంలో అనేక కష్టాలను, అణచివేతలను ఎదుర్కొని ప్రజల కోసం పోరాడారని తెలిపారు. పాలకుర్తి ప్రాంతంలో కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేస్తూ, తన పంటను దోపిడీ చేసేందుకు ప్రయత్నించిన దొరల ఎదుట ధైర్యంగా నిలబడి తన హక్కుల కోసం పోరాడిన వీరవనితగా ఐలమ్మ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మాత్రమే కాకుండా, నేటి తరానికి దిక్సూచిగా నిలిచిన స్ఫూర్తిదాత అని మల్లేష్ యాదవ్ కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తితో యువత తప్పుడు మార్గాలకు దూరంగా ఉండి, సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహిస్తూ సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి శివ ఆశిష్ సింగ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కేసు రామ్, రజక సంఘం నాయకులు అజయ్, దశరథ్, శ్రీరాములు, వడ్డెర సంఘం నాయకులు వరికుప్పల సుధాకర్, బీసీ వెల్ఫేర్ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండ ఆంజనేయులు, బీసీ సంఘం నాయకులు అచ్చన నరసింహ, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా ముగిసిన గణేశ్ నిమజ్జన కార్యక్రమం

**దాదాపు10వేల వినాయక విగ్రహాల నిమజ్జనం..**

**సహకరించిన అన్ని శాఖల అధికారులకు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కృతజ్ఞతలు..**

**బుద్వేల్, సెప్టెంబర్ 26 (ప్రభాత ఉదయం)**


వై శ్రీధర్

రాజేంద్రనగర్‌లో వినాయక చవితి నుంచి అనంత చతుర్దశి వరకు కొనసాగిన గణేశ్ నిమజ్జన కార్యక్రమం శనివారం ఉదయం 8గంటలకు ప్రశాంతంగా ముగిసింది.పత్తికుంట ప్రాంతంలో చిన్నవి,పెద్దవి కలిపి దాదాపు10వేల వినాయక విగ్రహాలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేసినట్లు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై.శ్రీధర్ తెలిపారు.జూలై 30న జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ వివిధ శాఖల అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లపై సమీక్షించడంతో కార్యక్రమాన్ని సమన్వయంతో నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యేందుకు సహకరించిన డీసీపీ శ్రీనివాస్,ఏసీపీ శ్రీనివాస్,ఎంఆర్వో రాములు,ఇంజనీరింగ్ విభాగం ఎస్సీ నరేందర్ గౌడ్,డీఈ యాదయ్య,ఏఈ మూర్తి,రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి,ట్రాఫిక్ సీఐ బోసు,లా అండ్ ఆర్డర్ సీఐ వెంకటేష్,వాటర్ వర్క్స్ హెచ్ఎండబ్ల్యూఎస్ జీఎం సాయిలక్ష్మి,డీజీఎం జోహార్,విద్యుత్ శాఖ ఎస్సీ గోపయ్య,డీఈ రత్నాకర్,ఏడీ వెంకటేష్,ఏఈ దుర్గాప్రసాద్, ఆర్అండ్‌బీ డీఈ పూణం,శానిటేషన్ ఏడీ అభిషేక్ భరద్వాజ్,ఏఈ రాజేష్,ఇరిగేషన్ శాఖకు చెందిన భాను,అలాగే పారిశుధ్య సిబ్బంది,పోలీస్ సిబ్బంది,ట్రాఫిక్ సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై.శ్రీధర్,డివిజన్ కన్వీనర్ జి.బాబురావు,జాయింట్ కన్వీనర్లు బండారి బాలకృష్ణ, యుద్ధపు వేణుగోపాల్,డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్,ఉత్సవ కమిటీ నాయకులు పి.రవీందర్,రఘుమారెడ్డి,రవి, సతీష్,జ్ఞానేశ్వర్,సురేష్ ముదిరాజ్,స్వామి, శశిధర్,అరుణ్,లక్ష్మణ్,గణేష్, నరసింహ,భాస్కర్ యాదవ్,గుడిసె యాదయ్య,పంబాల రాజు,పెంటయ్య,జంగయ్య,గిర్ని శివ,వై.గోపాల్, కె.సురేష్, వై.అభినవ్, ఎస్. రాజశేఖర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు కొమురయ్య,జిల్లా కార్యదర్శి పున్నమిని మల్లేష్ యాదవ్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు బొమ్మరాజు నరసింహ,హన్సరాజ్ తదితరులు పాల్గొని ఏర్పాట్లను సమన్వయం చేసినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమానికి సహకరించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది,గణేశ్ మండపాల నిర్వాహకులు,భజన మండళ్లు,భక్తులు,ప్రజలు, వివిధ పార్టీల నాయకులు,నవజ్యోతి యూత్ క్లబ్ నాయకులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా నిమజ్జన కార్యక్రమంపై ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం, సలహాలు,సూచనలు అందించిన పత్రికా ప్రతినిధులు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# గణేష్ నిమజ్జనం ఊరేగింపులో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి








### ఆకార్ యూత్ ఆధ్వర్యంలో లక్కీ డిప్ విజేతలకు బహుమతుల ప్రదానం

### పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలి: ఎమ్మెల్యే బండ్ల

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 (ప్రభాత ఉదయం)**

గద్వాల పట్టణంలోని కృష్ణవేణి చౌరస్తా నందు ఆకార్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన శోభాయాత్ర, నిమజ్జన మహోత్సవ వేడుకలలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా గణపతి హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, అనంతరం స్వామి వారి ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లక్కీ డ్రా విజేతలను ప్రకటించి, వారి చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేశారు. అంతకుముందు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆకార్ యూత్ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువా కప్పి, జ్ఞాపికను బహుకరించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ...గద్వాలలో వినూత్నంగా ఆకార్ యూత్ సభ్యులు లక్కీ డ్రా నిర్వహించి, ఐదుగురు విజేతలకు బహుమతులు అందించడం అభినందనీయమని అన్నారు.ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడినే పూజించాలని పిలుపునిచ్చారు.వినాయకుని దివ్య ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం లోని రైతాంగం, ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు చంద్రశేఖర్, గోవిందు, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, సాయి శ్యామ్ రెడ్డి, వంట భాస్కర్, మైలగడ్డ చంద్రశేఖర్, కురుమన్న, వినోద్, ఆకార్ యూత్ ప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా పర్యాటక ప్రదేశాలపై ప్రచారం అవసరం

### పురాతన కట్టడాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి.

### పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు.

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

### గద్వాలలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు.

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26(ప్రభాత ఉదయం):**

విద్యార్థులు జిల్లాలోని చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక ప్రదేశాల విశిష్టతను తెలుసుకుని వాటి ప్రాధాన్యతపై సోషల్ మీడియా ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గద్వాలలోని ప్రభుత్వ మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని వెలుగులోకి రాని పర్యాటక ప్రాంతాల్లో ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవానికి ఎంతో ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిజాం కొండ, బీచుపల్లి, అలంపూర్ ఆలయాలను మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గద్వాల చేనేత చీరల ప్రాముఖ్యతపై కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ, ఇక్కడ చేనేత పార్క్ నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం టూరిస్ట్ గైడ్ ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తుందన్నారు. జిల్లాలోని పలు ప్రాచీన కట్టడాలను ఇప్పటికే పురావస్తు శాఖ గుర్తించిందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, రహదారులు, వసతి, పారిశుధ్య సౌకర్యాలను మెరుగుపరిస్తే పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. తద్వారా స్థానిక యువతకు ఉపాధి, వ్యాపారులకు ఆదాయ అవకాశాలు పెరగడంతో పాటు జిల్లా ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. పర్యాటక అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాసంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యాటక రంగం అభివృద్ధి ఒక ప్రాంత అభివృద్ధికి మాత్రమే కాకుండా స్థానిక యువతకు ఉపాధి, వ్యాపారులకు అవకాశాలు, ప్రభుత్వానికి ఆదాయం కల్పించే కీలక రంగమని అన్నారు. పర్యాటకులు పెరిగే కొద్దీ హోటళ్లు, రవాణా, గైడ్ సేవలు, స్థానిక ఉత్పత్తులు, హస్తకళలు తదితర రంగాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలు పర్యాటక రంగాన్ని ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. అలంపూర్ జోగులాంబ ఆలయం, బీచుపల్లి, నదీ పరివాహక ప్రాంతాలు తదితర ప్రాంతాలను ప్రోత్సహించడం ద్వారా జిల్లాకు ప్రత్యేక పర్యాటక గుర్తింపు తీసుకురావచ్చని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో భద్రత, పారిశుధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి అవసరమన్నారు.అనంతరం పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే గద్వాల మెడికల్ కళాశాలలో వివిధ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రామలింగేశ్వర గౌడ్, కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్ భాష, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డీజేఎఫ్ రాష్ట్ర 11వ మహాసభలపై

# సమీక్ష సమావేశం

### నాయకులకు దిశానిర్దేశం చేసిన వ్యవస్థాపకుడు కాశపోగు జాన్

**పటాన్ చెరు, సెప్టెంబర్ 26 ( ప్రభాత ఉదయం):**

తెలంగాణ దళిత జర్నలిస్టుల ఫోరం (డీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర 11వ మహాసభల నిర్వహణకు సంబంధించి శనివారం సంగారెడ్డిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డీజేఎఫ్ వ్యవస్థాపకుడు కాశపోగు జాన్ ముఖ్య అతిథిగా హాజరై మహాసభల ఏర్పాట్లపై సమీక్షించారు.మహాసభల నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లపై కాశపోగు జాన్ సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో దళిత జర్నలిస్టులు ప్రతినిధులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. మహాసభలకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. మహాసభలను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, ఉపాధ్యక్షుడు ప్రకాష్, జిల్లా సలహాదారు మీనంపల్లి కిషన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్, జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, కార్యనిర్వాహక కార్యదర్శి వరిగుంతం శంకర్, ఉపాధ్యక్షుడు దశరత్, మోహన్, బుచ్చయ్య, మద్దెల పోచయ్య, ఆవుల మల్లేశం, దాసు, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


రాఘవరెడ్డి


శేఖర్ గౌడ్


ప్రదీప్ రాజు


రామకృష్ణ


మహేష్ గౌడ్

## తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్

## పటాన్ చెరు నూతన కార్యవర్గం ప్రకటన

**పటాన్ చెరు, సెప్టెంబర్ 26(ప్రభాత ఉదయం):**

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజె- రిజిస్టర్. నెం హెచ్-143) మరియు తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ (టెమ్జు) నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. “మన హక్కు - మన యూనియన్ - మన బలం” అనే నినాదంతో ఏర్పాటైన ఈ రెండు సంఘాలకు సలహాదారుగా నారాయణ వ్యవహరించనున్నారు.ఈ సందర్భంగా ప్రకటించిన నూతన కార్యవర్గ సభ్యుల వివరాలిలా ఉన్నాయి .తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ పటాన్ చెరు శాఖ కార్యవర్గానికి గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాస్ జింకల అధ్యక్షుడిగా రాఘవ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా సాయి,ఉపాధ్యక్షులుగా బాలు, ప్రదీప్ రాజు ( సాక్షి, జిన్నారం),ప్రధాన కార్యదర్శిగా మహేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నరేష్, సతీష్ రెడ్డిజాయింట్ సెక్రటరీలుగా రాజు, మహేందర్ గౌడ్, కోశాధికారిగా నరసింహాచారి,ఈసీ సభ్యులు శివతేజ, మహేందర్, వీరేశం గౌడ్ ఎన్నికైనట్లు ప్రకటించారు.తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ కార్యవర్గానికి గౌరవ అధ్యక్షుడు నర్సింహ,అధ్యక్షుడు శేఖర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సురేందర్, ఉపాధ్యక్షులు అజయ్ కృష్ణ, ప్రవీణ్ ,ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ప్రదీప్, సాయి, శ్రీనివాస్ గౌడ్ ,జాయింట్ సెక్రటరీలుగా రాజు, సురేష్ గౌడ్ ,కోశాధికారి వినోద్,ఈసీ సభ్యులు ప్రదీప్, సాయి, శ్రీనివాస్ గౌడ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రతినిధులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వృత్తిపరమైన హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. నూతన కార్యవర్గానికి పలువురు పాత్రికేయులు, పాత్రికేయ సంఘాల నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎస్ఐఆర్ ఓటరు నమోదు పత్రాల జారీ వేగవంతం చేయాలి: బిజెపి

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26(ప్రభాత ఉదయం):**

సర్ ఓటరు నమోదు కోసం అవసరమైన కుల ధృవీకరణ పత్రాలను త్వరితగతిన జారీ చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు శనివారం జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంఆర్‌ఓ కార్యాలయాల వద్ద రద్దీ కారణంగా కుల ధృవీకరణ పత్రాల జారీ ఆలస్యమై ఓటర్లు ఇబ్బంది పడుతున్నారని, అధికారులు స్పందించి వేగంగా సర్టిఫికెట్లు అందించి అర్హులందరికీ ఓటరు నమోదు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, కౌన్సిలర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం

# నేటి తరానికి అనుసరణీయం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, సెప్టెంబర్ 26( ప్రభాత ఉదయం):**

తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరాలకు అనుచరణీయమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని రజక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగినసాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. నేటి తరానికి వారి చరిత్రను తెలిపేలా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం సాగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, రజక సంఘం అధ్యక్షులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ కృష్ణవేణి జూనియర్ కళాశాలలో విజయవంతంగా ముగిసిన “రక్త వర్గాల గుర్తింపు కార్యక్రమం”

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26(ప్రభాత ఉదయం):**



గద్వాల పట్టణంలోని శ్రీ కృష్ణవేణి జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థుల కోసం రక్త వర్గాల గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూ --- “మానవ శరీరంలో రక్తం అనేది అత్యంత కీలకమైన ద్రవరూప అస్తిపంజరం లాంటిది అన్నారు. జీవన క్రియలు, ఆక్సిజన్ రవాణా వంటి అనేక ప్రక్రియలకు రక్తమే ప్రాణాధారం అని, అత్యవసర సమయాల్లో ఒక మనిషి ప్రాణాన్ని కాపాడేందుకు మరొక మనిషి ఇచ్చే రక్తం మాత్రమే ఉపయోగపడుతుంది అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ రక్త వర్గం ఏంటో తెలుసుకోవడం ఎంతైనా అవసరం” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని సాయిరాం లేబరేటరీ అధినేతలు వెంకటేశ్వర రెడ్డి సుంకన్న ప్రత్యేక సహకారం, పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాలకు చెందిన దాదాపు 250 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా రక్త వర్గ పరీక్షలు నిర్వహించి, వారి బ్లడ్ గ్రూపులను గుర్తించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రమేష్, డైరెక్టర్ అభిరామ్, పరిపాలనా అధికారి రాజశేఖర్, అధ్యాపకులు శ్రీమతి సరస్వతీ ప్రశాంత్ గౌడ్, వెంకటేష్, శివ శంకర్, భూచంద్ర, మహేష్, ఆనంద్, గోపాల్ పాల్గొన్నారు.

# ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### వాణి నగర్ కాలనీలో రూ.48 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**పటాన్ చెరు,సెప్టెంబర్26( ప్రభాత ఉదయం ):**





అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ కాలనీలో రూ. 48 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి, కాలనీల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు తదితర సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వాణి నగర్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నామని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అమీన్పూర్ డివిజన్‌లోని ప్రతి కాలనీకి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి దశలవారీగా నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం వెదిరి కాలనీ, ఓడిఎఫ్ కాలనీలలోని వినాయక మండపాలను దర్శించుకుని.. అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు.

# పర్యాటక అభివృద్ధితో ఉపాధి, ఆర్థికాభివృద్ధికి బాటలు

**తెలంగాణను ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, సెప్టెంబర్ 26**

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదాపూర్ శిల్పారామంలోని సంప్రదాయ వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో "పర్యాటకాన్ని పునఃరూపకల్పన చేయడానికి డిజిటల్ ఎజెండా , కృత్రిమ మేధస్సు ప్రధాన అంశంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించుకుని పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. తెలంగాణ పర్యాటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో ప్రచారం చేసేందుకు రూపొందించిన వెబ్‌సైట్, కాఫీ టేబుల్ బుక్ తదితర కార్యక్రమాలను ఆయన అభినందించారు. తెలంగాణలో నదులు, అద్భుతమైన అడవులు, జలపాతాలు, ప్రాచీన దేవాలయాలు, చారిత్రక కట్టడాలు, గిరిజన సంస్కృతి, గ్రామీణ జీవన విధానం వంటి అనేక ప్రత్యేకతలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లతో పాటు రాష్ట్రంలోని ప్రకృతి సంపదను పర్యాటక రంగంతో అనుసంధానం చేయడం ద్వారా దేశ, విదేశాల నుంచి పర్యాటకులను ఆకర్షించే అవకాశముందని తెలిపారు. టెంపుల్ టూరిజం, విలేజ్ టూరిజం, ఎకో టూరిజం, వెల్‌నెస్ టూరిజం తదితర రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటకుల ఆకర్షణకు భద్రత, సౌకర్యాలు, మెరుగైన మౌలిక వసతులు అత్యంత కీలకమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో



పర్యాటక మౌలిక వసతులను పెద్దఎత్తున అభివృద్ధి చేయడంతో పాటు పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ రంగంలోని ప్రముఖ సంస్థల సీఈఓలు, పర్యాటక రంగ పెట్టుబడిదారులు, పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తెలంగాణలోని పర్యాటక అవకాశాలను వివరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. ఐటీ రంగంలో పనిచేస్తున్న యువత, ఉద్యోగులు, వారి కుటుంబాలను రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు ఆకర్షించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**పర్యాటకంతో ఉపాధి, ఆర్థికాభివృద్ధికి బాటలు: మంత్రి జూపల్లి**

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, పర్యాటకం కేవలం వినోదానికే పరిమితం కాకుండా శాంతి, పరస్పర అవగాహన, ఆర్థికాభివృద్ధి, ఉపాధి కల్పనకు శక్తివంతమైన సాధనమని అన్నారు. తెలంగాణకు ఘనమైన చరిత్ర, వారసత్వ సంపద, ఆధ్యాత్మికత, సంస్కృతి, ప్రకృతి, వన్యప్రాణులు, ప్రత్యేక వంటకాలు, ఆధునిక నగర ఆకర్షణలతో విశిష్టమైన పర్యాటక సామర్థ్యం ఉందన్నారు.

రామప్ప దేవాలయం, వరంగల్, యాదాద్రి, భద్రాచలం, నాగార్జునసాగర్, సోమశిల, గోల్కొండ తదితర ప్రాంతాలను దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025--2030 మధ్య పర్యాటక రంగంలో సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, దాదాపు 5.10 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించేందుకు కొత్త టూరిజం పాలసీ ద్వారా వివిధ ప్రోత్సాహకాలు, సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. డిజిటల్ సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో తెలంగాణ పర్యాటక రంగాన్ని ఆధునీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. పర్యాటక ప్రాంతాలు, రవాణా, వసతి తదితర వివరాలను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకువచ్చేలా టూరిజం వెబ్‌సైట్‌ను పునరుద్ధరించినట్లు చెప్పారు. హోమ్‌స్టేలు, టూరిస్ట్ గైడ్‌లు, భాషా అనువాదకులకు శిక్షణ వంటి కార్యక్రమాలను కూడా చేపడుతున్నామని వివరించారు. ఆదివాసీలు, గ్రామీణ ప్రజలు, కళాకారులు, యువతను పర్యాటక రంగంలో భాగస్వాములను చేయడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను చూడని గ్రామీణ, ఆదివాసీ ప్రజలకు నగరాన్ని పరిచయం చేయడంతో పాటు, నగర ప్రజలు గ్రామీణ జీవన విధానం, ప్రకృతి, సంస్కృతిని అనుభవించేలా లి'రివర్స్ టూరిజం'లిను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. హోటళ్లు, రిసార్టులు, ఎకో టూరిజం, అడ్వెంచర్ టూరిజం, వెల్‌నెస్ టూరిజం, ఫిల్మ్ టూరిజం, ఆధ్యాత్మిక పర్యాటకం తదితర రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ వారసత్వం, సంస్కృతి, ప్రకృతి, ఆతిథ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ప్రతి ఒక్కరూ పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. "గమ్యం కంటే ప్రయాణమే గొప్పది" అనే సందేశంతో ప్రతి కుటుంబం తరచుగా పర్యాటక ప్రాంతాలను సందర్శించి, రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి సంపదను ఆస్వాదించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న పర్యాటక శాఖ అధికారులు, సంస్థలు, నిర్వాహకులు, పర్యాటక రంగ భాగస్వాములు, ప్రతినిధులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



## అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీరవనిత ఐలమ్మ

**టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తూర్పు కమాన్ వద్ద ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, తెలంగాణలో సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శప్రాయమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, గుడెపు నాగరాజు, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు కావేటి నాగార్జున, రంగమోహన్, మేకల మహేష్, రమణ, కూకట్‌పల్లి రజక సంఘం అధ్యక్షుడు బాలరాజుతో పాటు రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి పోటీలలో ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినికి ప్రథమ స్థానం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 26(ప్రభాత ఉదయం):**

అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ కు చెందినటువంటి విద్యార్థినికి జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ లో ప్రథమ స్థానం రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా వివిధ రకాల పోటీ పరీక్షలలో పాల్గొనాలని మరియు ప్రతిభ చాటాలని తద్వారా వారికి సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుందని పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అన్ని విధాలుగా విషయాల పట్ల పరిజ్ఞానం అందజేస్తున్నామని మరియు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులుచే విద్యార్థులకు వివిధ స్థాయిలలో శిక్షణ ఇప్పిస్తూ అగ్రగామిగా నిలుపుతున్నామని వారు చెప్పారు. శిక్షణ అనంతరం వివిధ స్థాయిలలో నిర్వహింబఢటువంటి పోటీలకు ఎంపిక చేస్తున్నామని మరియు విజయాలను నమోదు చేసే విధంగా ప్రోత్సాహం అందించడం జరుగుతుందని వారు చెప్పారు. దీనిలో భాగంగా ఇటీవల కాలంలో పాఠశాలకు చెందినటువంటి సి.నిత్యమహి, పదవ తరగతి, కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సైన్స్ మ్యూజియంలో నిర్వహించినటువంటి జిల్లాస్థాయి సెమినార్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను చాటి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా త్వరలో హైదరాబాదులో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి పోటీలకు సైతం అర్హత సాధించడం చాలా గొప్ప విషయమని చెప్పారు అదే విధంగా గైడ్ టీచర్ దీప్తి గారిని కూడా అభినందించారు. ఈవి.నరేందర్ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



## బీరంగూడలో కోలాహలంగా నిర్వహించిన గణేష్ శోభయాత్రలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 26(ప్రభాత ఉదయం):**

వినాయకుడి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని కోరుకున్నట్లు పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ, గీత హోమ్స్‌లో వినాయక నిమజ్జన శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కాలనీలకు చెందిన భక్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు. డప్పు వాయిద్యాలు, భక్తుల సందడితో శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు గణనాథుడిని దర్శించుకున్నారు.

## మల్లన్న యూత్ ఆధ్వర్యంలో మల్లన్న బస్తీలో వినాయక లడ్డూ వేలం

**రూ.2.81 లక్షలకు శ్రీతిన్ రెడ్డి కైవసం**

**పటాన్ చెరు , సెప్టెంబర్ 26( ప్రభాత ఉదయం):**





ఐడీఏ బొల్లారం డివిజన్ పరిధిలోని మల్లన్న బస్తీలో మల్లన్నయూత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు నిర్వహించారు. గత 20 ఏళ్లుగా మల్లన్న బస్తీలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా యువత ప్రత్యేక శైలిలో మండపాన్ని ఏర్పాటు చేశారు. వినాయకుడి విగ్రహాలను వినూత్న రీతిలో ఏర్పాటు చేసి వేడుకలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో కొలన్ శ్రీతిన్ రెడ్డి రూ.2 లక్షల 81 వేల రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు.

**20 ఏళ్లుగా మల్లన్న బస్తీలో కొనసాగుతున్న ఉత్సవం**

మల్లన్న బస్తీలో రెండు దశాబ్దాలుగా వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మల్లన్నయూత్ ఆధ్వర్యంలో మండపాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యువత ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహాలను ప్రత్యేకంగా రూపొందించి మండపాన్ని తీర్చిదిద్దారు.

**రూ.2.81 లక్షలకు లడ్డూ వేలం**

వినాయక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో పలువురు పాల్గొన్నారు. వేలం పాటలో రూ.2 లక్షల 81 వేల రూపాయలకు కొలన్ శ్రీతిన్ రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. దీంతో ఈ ఏడాది ఉత్సవాల్లో లడ్డూ వేలం ప్రధాన కార్యక్రమంగా నిలిచింది. మల్లన్న బస్తీలో 20 ఏళ్లుగా కొనసాగుతున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది కూడా యువత ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం, లడ్డూ వేలం నిర్వహించడం కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది.



## ఫిలిం సొసైటీ నూతన భవనానికి భూమి పూజ

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 26(ప్రభాత ఉదయం):**

కరీంనగర్ లోని పద్మనగర్ లో నిర్మిస్తున్న నూతన ఫిలిం సొసైటీ భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ జీవీశ్యాం ప్రసాద్ లాల్, రాష్ట్ర బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, మాజీ ఎమ్మెల్యే నరహరి లక్ష్మణరావు ,కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 49 సంవత్సరాల క్రితం కరీంనగర్ ఫిలిం సొసైటీ దేశంలోని నెంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు, వచ్చే సంవత్సరం గోల్డెన్ జూబ్లీ వేడుకల నాటికి ఈ నూతన భవన నిర్మాణం పూర్తవుతుందన్నారు, ఈ ఫిలిమ్ సొసైటీ ఎన్నో కళత్మక చిత్రాలకు వేదికగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిలిం సొసైటీ అనుబంధమున్న పూర్వ అధ్యక్షులు. కార్యదర్శులు. సభ్యులు. కార్పొరేటర్లు. తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 26(ప్రభాత ఉదయం)**

ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ ఏకశిల అడ్మినిస్ట్రేటివ్ భవనంలో ఈరోజు ఉదయం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడ్మినిస్ట్రేటివ్ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ్‌ముఖులు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ఆత్మగౌరవ పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఐలమ్మ సేవలకు గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వం కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి లి"వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం"లిగా నామకరణం చేయడంతో పాటు, ట్యాంక్‌బండ్‌తో సహా వివిధ ప్రాంతాల్లో ఆమె విగ్రహాలను ఏర్పాటు చేసి గౌరవించిందని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ ఆదూరి శ్రీనివాసరావు యాంకరింగ్ నిర్వహిస్తూ ఐలమ్మ జీవిత చరిత్ర, ఆమె పోరాట స్ఫూర్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఆదూరి శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఫణి, అడ్మినిస్ట్రేటివ్ సూపరింటెండెంట్ ఆనందరెడ్డి, రాజకీరణ్, ఇండోర్, ఔట్‌డోర్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## టీఎన్జీవోఎస్ కాలనీలో గణేష్ లడ్డు కైవసం చేసుకున్న రాజారాంరెడ్డి

**లడ్డు 90 వేల కు కైవసం చేసుకున్న రాజారాంరెడ్డి**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 26(ప్రభాత ఉదయం)**

కాటేదాన్ టీఎన్జీవోఎస్ కాలనీ హుడ పార్కు నెలకొల్పిన గణేష్ లడ్డు వేలంలో 90 వేలు పలికింది . వేలం పాటలో విఘ్నేశ్వరుడు లడ్డును ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ రాజారాం రెడ్డి 90 వేలకు లడ్డు కైవసం చేసుకున్నాడు. లడ్డు కైవసం చేసుకున్న రాజారాంరెడ్డిని సభ్యులకు అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608